# బ్రాహ్మణ జీవితం యొక్క అలంకరణ " పవిత్రత " ..... 17-10-87

పూజ్యనీయంగా చేసేటువంటి పరమపూజ్య శివబాబా; కాబోయే పూజ్యులైన తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో నలువైపుల ఉన్న తన యొక్క కాబోయే పూజ్య పిల్లలను చూస్తున్నారు. మొత్తం విశ్వంలో చాలా కొద్దిమంది అమూల్య రత్నాలుగా పూజ్యనీయంగా అయ్యారు! పూజ్యనీయ ఆత్మలే విశ్వమంతటికీ వెలుగు అవుతారు. శరీరంలో నయనాలు లేకపోతే ప్రపంచమే లేదు అదేవిధంగా విశ్వంలో పూజ్యనీయులు, ప్రపంచానికి వెలుగు, శ్రేష్ట ఆత్మలైన మీరు లేకపోతే విశ్వానికి కూడా గొప్పతనం లేదు. స్వర్ణిమయుగం లేదా ఆది యుగం లేదా సత్వప్రధాన యుగం, కొత్త ప్రపంచం విశేషాత్మలైన మీ ద్వారానే ప్రారంభమవుతుంది. మీరు క్రొత్త విశ్వానికి ఆధారమూర్తులు, పూజ్యనీయ ఆత్మలు. పూజ్యాత్మలైన మీకు ఎంత గొప్పతనం ఉంది! పూజ్యాత్మలైన మీరు ప్రపంచానికి కొత్త వెలుగు. మీ ఎగిరేకళ విశ్వాన్ని శ్రేష్టకళలోకి తీసుకువెళ్ళడానికి నిమిత్తం అవుతుంది. మీరు దిగిపోయే కళలోకి వస్తే ప్రపంచం కూడా దిగిపోయే కళలోకి వచ్చేస్తుంది. మీరు పరివర్తన అయితే విశ్వం కూడా పరివర్తన అవుతుంది. ఇంత గొప్పతనం గల గొప్ప ఆత్మలు మీరు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూస్తున్నారు. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే పూజ్యులుగా అవ్వటం. ఎందుకంటే బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతున్నారు మరియు దేవతలు అంటే పూజ్యనీయులు. దేవతలు అందరూ పూజ్యనీయులే కానీ నెంబర్‌వారీగా తప్పకుండా ఉంటారు. కొంతమంది దేవతల పూజ విధిపూర్వకంగా,నియమితరూపంలో జరుగుతుంది. కొంతమంది దేవతలపూజ నియమితరూపంలో, విధిపూర్వంగా జరుగదు.కొందరికి ప్రతి కర్మకి పూజ ఉంటుంది.కొందరికి ప్రతి కర్మకి పూజ ఉండదు. కొందరికి విధి పూర్వకంగా ప్రతి రోజు అలంకరణ చేస్తారు మరియు కొందరికి రోజూ అలంకరణ చేయరు. పైపైకి కొద్దిగా అలంకరిస్తారు కానీ విధిపూర్వకంగా ఉండదు. కొందరికి మొత్తం రోజంతా కీర్తన చేస్తూ ఉంటారు మరియు కొందరి కి అప్పుడప్పుడు కీర్తన ఉంటు ంది.వీటన్నింటికీ కారణం ఏమిటి? బ్రాహ్మణులు అని అందరినీ అంటున్నారు జ్ఞాన, యోగాల చదువు కూడా అందరు చదువుకుంటున్నారు. అయినప్పటికీ ఇంత తేడా ఎందుకు వచ్చింది? ధారణ చేయడంలో తేడా ఉంది. విశేషంగా ఏ ధారణల ఆధారంగా నెంబర్‌వన్ అవుతారో తెలుసా?

పూజ్యనీయంగా అవ్వడానికి విశేష ఆధారం పవిత్రత. ఎంతగా అన్ని రకాలైన పవిత్రతని ధారణ చేస్తారో అంతగానే అన్ని రకాలుగా పూజ్యనీయంగా అవుతారు మరియు ఎవరైతే నిరంతరం, విధి పూర్వకంగా అది, అనాది యొక్క విశేష గుణం గా పవిత్రతను సహజంగా ధారణ చేస్తారో వారే విధిపూర్వక పూజ్యనీయంగా అవుతారు.అన్నిరకాలైన పవిత్రత అంటే ఏమిటి? ఏ ఆత్మలైతే సహజంగా, స్వతహాగా ప్రతి సంకల్పంలో, మాటలో, కర్మలో సర్వుల అంటే జ్ఞాని మరియు అజ్ఞానీ ఆత్మలందరి సంపర్కంలో సదా పవిత్ర వృత్తి, దృష్టి మరియు తరంగాల ద్వారా యదార్థ సంబంధ సంపర్కాలను నిలుపుకుంటారు దీనినే అన్ని రకాల పవిత్రత అని అంటారు. స్వప్నంలో కూడా స్వయం పట్ల లేదా ఇతరాత్మల పట్ల అన్ని రకాలైన పవిత్రతలో లోపం ఉండకూడదు.

Created by Universal Document Converter

స్వప్నంలో అయినా బ్రహ్మచర్యం ఖండితం అవుతుంది లేదా ఏ ఆత్మపట్ల అయినా ఈర్ష్య, ఆవేశతకి వశం అయ్యి కర్మ జరుగుతుంది లేదా మాటలు వస్తున్నాయి అంటే ఇలా క్రోధం అనేది అంశరూపంలో అయినా వ్యవహారంలోకి వస్తే పవిత్రత ఖండితం అయినట్లే. ఆలోచించండి, స్వప్నం యొక్క ప్రభావమే ఇంతగా పడితే ఇక సాకారంగా చేసిన కర్మకి ఎంత ఎక్కువ ప్రభావం పడుతుంది! అందువలనే ఖండితమూర్తులు ఎప్పుడూ పూజ్యనీయంగా ఉండవు. ఖండిత మూర్తులను మందిరాలలో పెట్టరు. మ్యూజియమ్‌లో పెడతారు. అక్కడికి భక్తులు రారు. చాలా పురాతన మూర్తులు అనే మహిమ జరుగుతుంది అంతే! వారు కేవలం స్థూల అవయవాల యొక్క ఖండితాన్ని ఖండితం అన్నారు వాస్తవానికి ఏ రకంగా అయినా పవిత్రతలో ఖండితం అయితే పూజ్యపదవిలో కూడా ఖండితం అయిపోతారు. ఇలా నాలుగు రకాలుగా పవిత్రత విధిపూర్వకంగా ఉంటే పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది.

మనసా, వాచా, కర్మణా (కర్మ అంటే దానిలో సంబంధ, సంపర్కాలు కూడా వస్తాయి) మరియు స్వప్నంలో కూడా పవిత్రత ఉండడాన్నే సంపూర్ణపవిత్రత అని అంటారు. కొంతమంది పిల్లలు నిర్లక్ష్యంగా పెద్దవారి నుండి అయినా, చిన్నవారి నుండి అయినా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు – నా భావం చాలా మంచిది కానీ మాట అలా వచ్చేసింది లేదా నా లక్ష్యం అది కాదు కానీ అయిపోయింది అంటున్నారు లేదా వేళాకోళంగా అన్నాను లేదా చేశాను అంటున్నారు. ఇదే తప్పించుకోవటం. అందువలనే పూజ కూడా తప్పించుకోవడానికి చేసినట్లు చేస్తారు. ఈ నిర్లక్ష్యం సంపూర్ణ పూజ్యస్థితిని నెంబర్‌వారీలోకి తీసుకువచ్చేస్తుంది. ఇది కూడా అపవిత్రత యొక్క ఖాతాలో జమ అయిపోతుంది. చెప్పాను కదా, పూజ్య పవిత్ర ఆత్మల యొక్క గుర్తు ఇదే – వారికి నాలుగు రకాలైన పవిత్రత స్వాభావికంగా, సహజంగా మరియు సదా ఉంటుంది. వారికి ఆలోచించవలసిన అవసరం ఉండదు కానీ పవిత్రత యొక్క ధారణ స్వతహాగానే యదార్థమైన సంకల్పం, మాట, కర్మ మరియు స్వప్నాన్ని తీసుకువస్తుంది. యదార్ధం అంటే 1. యుక్తీయుక్తస్థితి 2.యదార్ధం అంటే ప్రతి సంకల్పం అర్ధ సహితంగా ఉంటుంది, అర్ధ రహితంగా ఉండదు. అలా మాట్లాడేసాను, వచ్చేసాయి, చేసేసాను, అయిపోయింది ఇలా అనరు.ఈ విధమైన పవిత్ర ఆత్మ సదా ప్రతి కర్మలో అంటే దినచర్య యొక్క ప్రతి కర్మలో యదార్ధంగా, యుక్తీయుక్తంగా ఉంటుంది. అందువలనే వారికి ప్రతి కర్మకి పూజ జరుగుతుంది అంటే పూర్తి దినచర్యకి పూజ జరుగుతుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు రకరకాల కర్మల యొక్క దర్శనం ఉంటుంది.

ఈనాటి బ్రాహ్మణ జీవితం యొక్క దినచర్యను అనుసరించి ఏ కర్మ అయినా యదార్ధంగా లేదా నిరంతరం చేయకపోతే పూజలో కూడా తేడా వస్తుంది.ఉదాహరణకి అమృతవేళ మేల్కొనే దినచర్యలో విధిపూర్వకంగా నడవకపోతే వారికి జరిగే పూజలో వారి పూజారి కూడా సమయానికి లేచి పూజ చేయకుండా కొంచెం అటుఇటుగా వస్తారు. ఎప్పుడు వస్తే అప్పుడే పూజ చేస్తారు. అమృతవేళ జాగృత స్థితిలో కూర్చోకుండా బలవంతంగా లేదా అప్పుడప్పుడు బద్ధకంగా, అప్పుడప్పుడు జాగృతస్థితిలో కూర్చుంటే పూజారి కూడా బలవంతంగా లేదా బద్ధకంగా పూజ చేస్తాడు కానీ విధిపూర్వకంగా చేయడు. ఇలా దినచర్యలోని ప్రతి కర్మ యొక్క ప్రభావం పూజ్యనీయంగా అవ్వటంపై పడుతుంది. విధిపూర్వకంగా నడవకపోవటం, దినచర్యలో ఏ కర్మ విషయంలోనైనా అటుఇటుగా అవ్వటం కూడా అపవిత్రత యొక్క అంశంలోకి లెక్కించబడుతుంది.

Created by Universal Document Converter

ఎందుకంటే సోమరితనం మరియు నిర్లక్ష్యం కూడా వికారాలు. ఏదైతే యదార్ధకర్మ అవ్వదో అది వికారం. కనుక అపవిత్రత యొక్క అంశం అయ్యింది కదా! దీని కారణంగానే పూజ్య పదవిలో కూడా నెంబర్‌వారీగా అయిపోతున్నారు కనుక పునాది ఏమిటి? పవిత్రత.

పవిత్రతను ధారణ చేయటం అనేది చాలా లోతైన విషయం. పవిత్రత ఆధారంగానే కర్మ యొక్క విధి మరియు గతి ఆధారపడి ఉంది. పవిత్రత అనేది కేవలం స్థూలమైన విషయం కాదు. బ్రహ్మచారిగా ఉన్నాము మరియు నిర్మోహిగా అయిపోయాము అంటే కేవలం దీనినే పవిత్రత అని అనరు. పవిత్రత అనేది బ్రాహ్మణ జీవితం యొక్క శృంగారం. పవిత్రత యొక్క అలంకరణ యొక్క అనుభూతి అనేది ప్రతి సమయం ముఖం ద్వారా, నడవడిక ద్వారా ఇతరులకి కనిపించాలి. దృష్టి ద్వారా, ముఖం ద్వారా, చేతుల ద్వారా, పాదాల ద్వారా సదా పవిత్రత యొక్క అలంకరణ కనిపించాలి. ఎవరైనా ముఖం చూడగానే ముఖ కవళికల ద్వారా పవిత్రత అనుభవం అవ్వాలి. ముఖకవళికలు గురించి అనేక రకాలుగా వర్ణన చేస్తారు కదా అలాగే మిమ్మల్ని చూడగానే వీరి ముఖకవళికల ద్వారా పవిత్రత కనిపిస్తుంది అని వర్ణన చేయాలి. నయనాలలో పవిత్రత యొక్క మెరుపు ముఖంలో పవిత్రత యొక్క చిరునవ్వు ఉండాలి. ఇక ఏ విషయం వారికి కనిపించకూడదు. వీరినే పవిత్రత యొక్క అలంకరణతో అలంకరించబడిన మూర్తి అంటారు. అర్ధమైందా? పవిత్రత యొక్క గుహ్యత ఇంకా చాలా ఉంది అది మరలా చెప్తూ ఉంటాను. ఎలా అయితే కర్మలగుహ్యగతి లోతైనదో అదేవిధంగా పవిత్రత యొక్క గుహ్యత కూడా చాలా లోతైనది మరియు పవిత్రతయే పునాది.

**నలువైపుల ఉన్న పరమపూజ్య శ్రేష్టాత్మలకు, సంపూర్ణ పవిత్రత యొక్క లక్ష్యం వరకు చేరుకునే తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా ప్రతి కర్మలో విధిపూర్వక కర్మ చేసే సిద్ధి స్వరూప ఆత్మలకి, సదా ప్రతి సమయం పవిత్రత యొక్క అలంకరణలో అలంకరించబడి ఉన్న విశేషాత్మలకు, బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు స్వీకరించండి.**

## దీపరాజు మరియు దీపరాణుల యొక్క కథ .... 21-10-87

అందరి జ్యోతిని వెలిగించేటువంటి, ఎగిరేకళ యొక్క ఆట నేర్పించేటటువంటి అలౌకిక గారడీ చేసే శివబాబా మాట్లాడుతున్నారు.

ఈరోజు చైతన్యమైన అవినాశి దీపాలకు యజమాని అయిన దీపరాజు తన యొక్క దీపరాణులను కలుసుకోవడానికి వచ్చారు. ఎందుకంటే మీరందరూ సంగమయుగం యొక్క రాణులు, ఒకే దీపరాజుతో ప్రేమని జోడించేవారు. దీపం యొక్క విశేషత దీపం యొక్క వెలుగుపై ఆధారపడి ఉంటుంది. దీపరాణులైన మీరందరూ దీపాలకు రాజు అయిన బాబాతో సంలగ్నత జోడించే శ్రేష్టాత్మలు మరియు సత్యమైన సీతలు అంటే రాముడైన ఒకే బాబాతో సదా వెంట ఉండేవారు. అందువలనే దీపాలకు యజమాని అయిన దీపరాజుతో పాటు దీపాలైన మీకు కూడా మాల రూపంలో మహిమ ఉంది కానీ దీపాల వరుసలో ముఖ్యమైన దీపాలని ఒకే వద్ద

Created by Universal Document Converter